




# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 7 సంచిక : 235

పేజీలు : 8 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

శుక్రవారం 26 జనవరి 2024



















# వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మళ్లీ గెలవాలి

- రామ్ కుమార్ మన అభ్యర్థి
- అందరూ కలిసికట్టుగా పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలి.
- పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి పిలుపు



**గుంటూరు,కలంకౌంటర్ :** రానున్న ఎన్నికల్లో తిరుపతి జిల్లా వెంకటగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేయాలని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పార్టీ పార్లమెంటరీ నేత విజయసాయిరెడ్డి పిలుపునిచ్చారు. తిరుపతి జిల్లా వెంకటగిరి నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి,పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆయన గురువారం తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో సమావేశం అయ్యారు.ఈ సమావేశం ఉదయం 11:30 నిమిషాలకు ప్రారంభమై సాయంత్రం 4 గంటల వరకు సుదీర్ఘంగా సాగింది.ఈ సందర్భంగా పార్టీ నాయకుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల నాయకులు ముఖ్యమంత్రి గారు ఎంపిక చేసిన అభ్యర్థి గెలుపు కోసం పని చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ నియోజకవర్గ పార్టీ అభ్యర్థిగా నేదురమల్లి రామ్ కుమార్ రెడ్డి పోటి చేస్తారని చెప్పారు. నియోజకవర్గంలో సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు ప్రభుత్వం పెద్ద ఎత్తున అమలు చేసిందని చెప్పారు.అలాగే పెడింగ్ లో ఉన్న అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించేందుకు అధికారులతో తాను మాట్లాడతానని భరోసా ఇచ్చారు.గతంలో తిరుపతిలో వెంకటగిరి నియోజకవర్గ సమీక్ష సమావేశం నిర్వహించినప్పుడు నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలకు తన ఎంపి ల్యాండ్స్ నుంచి నిధులిస్తానని హామీ ఇచ్చానని, ఈ విషయంలో స్థానిక నాయకులు ఫాలోఆప్ చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో నాయకుల మధ్య సమన్వయ లోపం లేకుండా చూడాల్సిన బాధ్యత నియోజకవర్గ సమన్వయకర్త మీద ఉందని అలాగే నాయకులందర్నీ కలుపుకుంటూ సంతృప్తి పరచాల్సిన బాధ్యత ఆయనదేనని అన్నారు. పార్టీలో నాయకుల మధ్య భిన్నాభిప్రాయాలను అంతర్గతంగా మాట్లాడుకొని పరిష్కరించుకోవాలని హితవు పలికారు. నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా అభ్యర్థి గెలుపు కోసం కృషి చెయాలని విజయసాయిరెడ్డి గారు కోరారు. నియోజకవర్గపరిధిలో కలువోయ,రాపూర్,సైదాపురం,డక్కిలి,వెంకటగిరి గ్రామం,బాలాయపల్లె మండలాలకు చెందిన నాయకులు హాజరయ్యారు.. ఢిల్లీ బాబు,దోంతు శారదా, నక్కా వెంకటేశ్వరరావు, శివారెడ్డి, తుమ్మూరు మస్తాన్ రెడ్డి, వెంకటరత్నం రాజు, భూపతి సుధాకర్, సింగంశెట్టి భాస్కరరావు, గూడూరు భాస్కర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, మురళీమోహన్ రెడ్డి, ధనుంజయ రెడ్డి, చిన్ను త్రిపాలరెడ్డి, వెంకటరమణారెడ్డి, చిగురుపాటి ప్రసన్న,సయ్యద్ సిద్, కుమ్మరిగుంట ప్రసన్న, అనిల్ కుమార్ రెడ్డి, శిరీష యాదవ్, జనార్దన్ రాజు, శ్రీనివాసల నాయుడు, చిత్తలూరు పోలయ్య తదితర నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు..

## కృష్ణా జిల్లా రాజకీయాల్లో ఆసక్తికర పరిణామాలు డాక్టర్ దుట్టా రామచంద్రరావుతో భేటీ అయిన పిసిసి చీఫ్ షర్మిల





**హనుమాన్ జంక్షన్,కలంకౌంటర్ :** హనుమాన్ జంక్షన్లో వైసిపి నేత దుట్టా రామచంద్రరావును కలిసిన షర్మిల. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సన్నిహితుడుగా డా.దుట్టాకు గుర్తింపు. రాజశేఖర్ రెడ్డి సన్నిహితులను కలుస్తుండటం రాజకీయ వర్గాల్లో నెలకొన్న ఆసక్తి. షర్మిలతో పాటు దుట్టాను కలిసిన ఏపీ కాంగ్రెస్ నేతలు.



వైసీపీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో మంత్రి తానేటి వనిత, ఎంపీ మిథున్ రెడ్డి, ఎం ఎల్ ఏ తలారి వెంకట్రావు తదితరులు.
–ద్వారకా తిరుమల,కలంకౌంటర్ :












## ఎగిరే జాతీయ జెండా భారతీయుడు గుండె చప్పుడు



మచిలీపట్నం,కలంకౌంటర్ : ప్రపంచ దేశాలలో ఎగురుతున్న భారత దేశ జాతీయ జెండా భారతీయుల గుండె చప్పుడు అని ప్రతి భారతీయుడు జాతీయ జెండాను గౌరవించాలని,భారత రాజ్యాంగాన్ని అను-సరించాలని మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు సీనియర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ అన్నారు. గురువారం మచిలీపట్నం క్యాంప్ బెల్ పేటలో సముద్రతీరంలోని నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థిని విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయ దంపతులు ఏ విధమైన ప్రతిఫలము తీసుకోకుండా నైతిక విలువలతో కూడిన విద్యను అందించడం అభినందనీయమని బాలాజీ అన్నారు. సేవా భారతి సహకారంతో విద్యార్థులకు ఉపాధ్యాయురాలు చిప్పల ఝాన్సీ రాణి, ఆమె భర్త చిప్పల జయరామ్ 2017 నుండి మత్స్యకారి కుటుంబాలు చెందిన పిల్లలకు ఉచిత విద్యాతో పాటు ఆటపాటల్లో నైతిక విలువలు వ్యాయామం యోగ తదితరవిషయాలను బోధిస్తూ వారిని నైతిక విలువలు తో కూడిన దేశ పౌరులు గాఏర్పాటు చేయటం మంచి పరిణామం అని అన్నారు.ప్రతి ఒక్కరూ భారతదేశ గొప్పదనంని కాపాడుకుంటూ ఉండాలని బాలాజీ అన్నారు. కృష్ణాజిల్లా వాసి పింగళి వెంకయ్య గారు రూపొందించిన జాతీయ జెండా దేశానికి గర్వకారణం అని కృష్ణా జిల్లా వాసులకు అది గుర్తింపు తీసుకొచ్చిందని బాలాజీ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు గౌరవించాలని బాలాజీ అన్నారు .భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తూ జనవరి 26న చేసుకునే 75 వ రిపబ్లిక్ డే పండుగ జాతీయ పండుగని బాలాజీ అన్నారు.ప్రతి ఒక్కరూ చట్టం పట్ల అవగాహన పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని బాలాజీ అన్నారు.14 సంవత్సరాలలోపు పిల్లలను పనిలో చేర్చకూడదని కచ్చితంగా వారిని చదివించే విధంగా విద్యా హక్కు చట్టం ఉందని తెలియజేశారు. 16 సంవత్సరాల బాలికలపై లైంగిక వేధింపులు గురిచేస్తే పొక్సా చట్టం ప్రకారం వివిధసెక్షన్ల కింద జీవిత ఖైదు శిక్ష పడేఅవకాశం ఉందని బాలాజీ తెలియజేశారు. ప్రతిభగల విద్యార్థులకు పేదరికం అడ్డు కాకూడదని బాలాజీ అన్నారు. సేవా భారతి ఆధ్వర్యంలో ప్రతిరోజు పిల్లలకు పౌష్టికాహారాన్ని అందజేయడం జరుగుతుందని నిర్వాహకులు కాపువరపు చంద్రశేఖర్ మరియు సమ్మెట సురేష తెలియజేశారు. పేద విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్యను అందిస్తున్నందుకు లంకి శెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ తరఫున బాలాజీ ఉపాధ్యాయ దంపతులను సన్మానించి రామకృష్ణ పరమహంస పుస్తకాలను అందజేశారు .పిల్లలకు పౌష్టికాహారాన్ని అందజేశారు

## గిరిజన ప్రాంతాల్లో సెల్ టవర్స్ ప్రారంభించిన సి ఎం జగన్



తాడేపల్లి,కలంకౌంటర్ : మారుమూల గిరిజన ప్రాంతాల్లో 300 4జి సెల్‌టవర్స్ ను క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం వైయస్.జగన్. ఐటీ, పరిశ్రమలు, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్‌శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, సీఎస్ డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి, ఐటీశాఖ కార్యదర్శి కోన శశిధర్, కమ్యూనికేషన్స్ (ఐటీశాఖ) డైరెక్టర్ సి చంద్రశేఖర్ రెడ్డి, భారతీ ఎయిర్‌టెల్, రిలయెన్స్ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు.





## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి




మోపిదేవి,కలంకౌంటర్ : ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు ని వినియోగించుకోవాలని తాసిల్దార్ కూరపాటి నవీన్ కుమార్ అన్నారు. మండల కేంద్రమైన మోపిదేవిలో గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నవీన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయం నుంచి కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు ర్యాలీగా మోపిదేవి ప్రధాన కూడలి చేరుకుని, మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ నవీన్ కుమార్, ఎస్సై వీర వెంకట సత్యనారాయణలు ఓటు ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు.

## మంగళగిరి పట్టణ నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావు..



మంగళగిరి,కలంకౌంటర్ : మంగళగిరి పట్టణ పోలీసు స్టేషన్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా మద్దెడు శ్రీనివాసరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన మల్లిఖార్జున రావు ను బాపట్ల జిల్లా సోషల్ మీడియా & సైబర్ క్రైమ్ సెల్ సి.ఐ. గా బదిలీ అయ్యారు.. కొత్తగా బాధ్యతలు చేపట్టిన సి.ఐ. శ్రీనివాసరావు గతంలో తెనాలి,బాపట్ల లలో పని చేసి ప్రస్తుతం గుంటూరు జిల్లా స్పెషల్ బ్రాంచ్ సి.ఐ.గా పని చేస్తూ మంగళగిరి పట్టణ సి.ఐ. గా బదిలి పై వచ్చారు.. మంగళగిరి పట్టణ సిఐ గా బాధ్యతలు చేపట్టిన ఆయనకు స్టేషన్ సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ నేరాల నియంత్రణకు,శాంతి భద్రతల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు..ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని పేర్కొన్నారు...

## పుష్య పౌర్ణమి సందర్భంగా అనాథ వృద్ధులకు, పేద పిల్లలకు నూతన వస్త్రములు, ఆహారం



కందుకూరు,కలంకౌంటర్ : ఆకలితో ఉన్న వారి ఆకలి తీరుద్దాం వాళ్ళ కళ్ళల్లో ఆనందాన్ని చూద్దాం అనే నినాదంతో మానవసేవే మాధవసేవ అంటూ నిరంతరం పేదవారి ఆకలి తీర్చే దిశగా శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి గురువారం అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా పుష్యమాసం పౌర్ణమి సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు(కామాక్షి కావ్య ప్రొవిజన్స్),నల్లమల్లి శ్రీనివాసులు, శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ సభ్యులలి సహకారంతో కందుకూరు ఊరి బయట సుందరయ్య నగర్ లోని పేద పిల్లలకు నూతన వస్త్రములు, మధిర ఆదరణ అనాథ వృద్ధాశ్రమంలో ఉన్న వారికి మధ్యాహ్న భోజనం, నూతన వస్త్రములు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా నల్లమల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ పుష్య పౌర్ణమి రోజున వస్త్ర దానం, అన్నదానం చేయడం ఎంతో పుణ్యఫలం లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో లిశ్రీరామ సాయి బాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సేవాహృదయ రవ్వా శ్రీనివాసులు (ఎల్ ఐ సి ఏజెంట్ & వాసవి క్లబ్ ప్రెసిడెంట్), ఇన్నమూరి శ్రీనివాసులు (వాసవి క్లబ్ సెక్రటరీ) పాల్గొన్నారు.

## స్వామి వారి బంగారం బ్యాంక్ లో డిపాజిట్



మోపిదేవి,కలంకౌంటర్ : కృష్ణాజిల్లా మోపిదేవి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానమునకు వచ్చిన భక్తులు సమర్పించిన బంగారం బ్యాంక్ లాకర్లో ఉన్న మొత్తం భారతీయ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గోల్డ్ బాండ్ స్కీం క్రింద 4 కేజీల 450 గ్రాములు కాకినాడ దేవాదాయ శాఖ రిజినల్ జాయింట్ కమిషనర్ సురేష్ బాబు, రాజమహేంద్రవరం దేవాదాయ శాఖ జ్యూ యలరీ వెరిఫికేషన్ అధికారి భవాని సమక్షంలో ఆలయ సహాయ కమీషనర్ నల్లం సూర్యచక్రధరరావు గురువారం డిపాజిట్ చేశారు.

## ఏపీ ఇంజనీరింగ్ కళాశాల ఉపాధ్యక్షులుగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



కందుకూరు,కలంకౌంటర్ : ఆంధ్ర ప్రదేశ్ ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజ్ ల మేనేజిమెంట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గా ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల పట్టభద్రుల శాసన మండలి సభ్యులు డా.కంచర్ల శ్రీకాంత్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా డా.కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసోసియేషన్ ఎన్నికలలో తన మీద నమ్మకం ఉంచి రాష్ట్ర ఉపాధ్యక్షుని గా తనను ఎన్నుకున్నందుకు అసోసియేషన్ సభ్యులకి ధన్యవాదాలు తెలిపారు. ఈ అసోసియేషన్ నందు 300 పై చిలుకు కాలేజీలు సభ్యత్వం కలిగి ఉన్నాయని తెలిపారు.ఇంజనీరింగ్ కాలేజీల్లో విద్య ప్రమాణాలు, విద్యార్థులకి నాణ్యమైన విద్యను అందించడం లో సూచనలు సలహాలు అందిస్తోంది అని తెలిపారు.ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీ యాజమాన్య సమస్యల మీద కూడా ప్రభుత్వంతో సమన్వయ కర్తగా అసోసియేషన్ ఉంటుంది అని తెలిపారు.ఈ పదవి ద్వారా తన మీద మరింత బాధ్యత పెరిగిందని,సభ్యుల అందరి సలహాలు సూచనలు తో ఆంధ్ర ప్రదేశ్ నందు ఇంజనీరింగ్ విద్య వృద్ధికి కృషి చేస్తా అని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా పలువురు శ్రీకాంత్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రమాదకరంగా భూ హక్కు చట్టం

● నగర జనసేన పార్టీ అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్




గుంటూరు,కలంకౌంటర్ : వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన భూ యాజమాన్య హక్కు చట్టం ప్రజల ఆస్తులకు ప్రమాదకరంగా మారుతుందని నగర జనసేన అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ ఆందోళన వ్యక్తం చేశారు. భూ హక్కు చట్టం రద్దు చేయాలంటూ జిల్లా కోర్టు ఆవరణలో న్యాయ-వాదులు చేపట్టిన నిరాహారదీక్షకు ఆయన పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా నేరేళ్ళ సురేష్ మాట్లాడుతూ ఈ చట్టంతో ప్రజల ఆస్తులకు ఏ విధంగానూ భద్రత ఉండదన్నారు. వైసీపీ నేతలు ఈ ఐదేళ్లలో దోచుకున్న , కబ్జా చేసిన భూములను చట్టబద్ధం చేసుకునేందుకే ఈ చట్టం తెచ్చారని విమర్శించారు. ప్రజలు కష్టార్జితం తో సంపాదించుకున్న ఆస్తులపై ప్రభుత్వ పెత్తనం ఏమిటంటూ ప్రశ్నించారు. అసలు రాష్ట్రంలో పాలన అంభేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం నడవటం లేదని , జగన్ రాజ్యాంగం ప్రకారం నడుస్తుందని దుయ్యబట్టారు . భూ హక్కు చట్టం రద్దు అయ్యేవరకు న్యాయవాదులు చేపట్టే ఎలాంటి పోరాటాలకైనా జనసేన పూర్తి స్థాయిలో మద్దతు నిస్తుందని నేరేళ్ళ సురేష్ అన్నారు.

**దీక్ష లో పాల్గొన్న న్యాయవాదులు:** శ్రీకృష్ణయ్య,హనుమంతరావు,కోటేశ్వరరావు,బండ్ల.గోపి, అశోక్ కుమార్, సురేష్, శ్రీనివాస్,.సాయి చందు. సాయి శ్రుతి,. జ్ఞానేశ్వరి, నిర్మల,అడపా.శిరీష్,. శ్రీనివాస రావు,శ్రీరాములు,విజయ్ ప్రతాప్.

## ప్రత్యేకహోదా కోసం ఏనాడూ ఉద్యమం చేయలేదు

● ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల



కాకినాడ,కలంకౌంటర్ :అభివృద్ధి లేకుండా రాష్ట్రం దయనీయ స్థితిలో ఉందంటే దానికి కారణం సీఎం జగనేనని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల మండిపడ్డారు. జిల్లాల పర్యటనలో భాగంగా కాకినాడలో పార్టీ నేతలు, కార్యకర్తలతో ఆమె సమావేశమయ్యారు. రాష్ట్రాన్ని, తన కుటుం బాన్ని కాంగ్రెస్ పార్టీ చీల్చిందంటూ బుధవారం జగన్ చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. ఎప్పుడు అవసరమొస్తే అప్పుడు అండగా ఉన్నా "వైఎస్ కుటుంబం చీలిందంటే దానికి కారణం..చేజేతులా జగనన్న చేసుకు న్నదే. అందుకు సాక్ష్యం దేవుడు, నా తల్లి విజయమ్మ, యావత్ కుటుం బం. వైసీపీ ఇబ్బందుల్లో ఉన్నప్పుడు 18 మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేశారు. వాళ్లను మంత్రులను చేస్తానని చెప్పి మోసం చేశారు.

## కోనా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ



పిట్టలవాని పాలెం(బాపట్ల జిల్లా),కలంకౌంటర్ : పిట్టలవాని పాలెం మండల కేంద్రం లో గుర-ువారం కోనా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు ఎం ఎల్ ఏ కోనా రఘుపతి మాట్లాడుతూ పేదలకు ఎప్పుడు తమ ట్రస్ట్ సేవలు అందిస్తుంది అన్నారు. పేదల సంక్షేమం కోసం తమ కుటుంబం కట్టుబడి ఉంది అన్నారు. నియోజకవర్గ స్థాయి లో పెన్షన్ దారులకు తన వంతు సాయం చేయటం ఎంతో ఆనందం గా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాజీ, ఉపాధ్యక్షులు రామరాజు, రహదారుల శాఖ డైరెక్టర్ హుస్సేన్, వైసీపీ నాయకులు సుబ్బారావు, బాపట్ల జిల్లా ఆర్య వైశ్య సంఘ అధ్యక్షుడు తూనుగుంట్ల శ్రీనివాసరావు,మండే విజయ్, బడుగు ప్రకాష్, కోటి రెడ్డి, శ్యామలా నాగిరెడ్డి, కోటేశ్వరరావు,సర్పంచ్ అరుణ కుమారి, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## మహాసభ ప్రమాణ స్వీకారానికి తరలి రండి

● పడుచూరి వెంకటేశ్వర్లు ● మహాసభ ప్రమాణ స్వీకారానికి తరలి రండి ● తిరివీధి,శేగు, కోట,పడుచూరి, పల్లపోతు, వంకదారి, సన్నిధి

గుంటూరు,కలంకౌంటర్ : ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార మహెూత్సవానికి ప్రతి ఒక్కరూ గుంటూరు తరలి రావాలని మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ తిరివీధి ప్రకాశరావు, ప్రధాన కార్యదర్శి శేగు షణ్ముఖరావు, పొలిటికల్ విభాగం వైస్ చైర్మన్ పడుచూరి వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లపోతు వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకుడు వంకదారి వెంకటేశ్వర్లు, కృష్ణా జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సన్నిధి సాయి విజ్ఞప్తి చేశారు. ఆర్యవైశు ్యలు పండుగగా భావించి స్వచందంగా తరలి వచ్చి ఐక్యత చాటాలని కోరారు. ఐక్యత లేక అన్ని రంగాల్లో అణగ తొక్కబడుతున్న పరిస్థితి గమనించి ఆర్యవైశ్యులంతా ఒక్కటిగా ముందుకు సాగాల్సిన చారిత్రాత్మక అవసరం ఏర్పడిందన్నారు. మహాసభ కు పూర్వ వైభవం కోసం ప్రతి ఒక్కరూ చేయూత అందించాలని విజ్ఞప్తి చేశారు..

## ఖాదీజా ఫౌండేషన్స్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

● మాజీ మంత్రి కొల్లు రవీంద్ర






మచిలీపట్నం,కలంకౌంటర్ : మచిలీపట్నంలో ఖాదీజా ఫౌండేషన్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమాన కాలేజ్ ఆఫ్ డిజైన్ స్టడీస్ ద్వారా నిరుపేద మహిళల దుస్తుల కుట్టులో నైపుణ్యాభివృద్ధి శిక్షణ మరియు మహిళల దుస్తులను విక్రయించడానికి ఇ కామర్స్ వంటి ప్లాట్‌ఫారమ్‌ను అందించడం అభినందించదగ్గ విషయం. ఈ ఉచిత శిక్షణా కార్యక్రమం మూడు నెలలపాటు ఇవ్వడం, ఇందులో నేటి మార్కెట్‌లో ఖచ్చితమైన వస్త్రాలను తయారు చేయడానికి అవసరమైన అన్ని నైపుణ్యాలను ఉచితంగా పేద మహిళలకు ఇవ్వడం పేద మహిళలకు ఎంతో ఉపయోగకరం. సమాన కాలేజ్ కేంద్రంలో శిక్షణ పొందిన ఈ మహిళలకు ఉపాధి కల్పించే మా ప్రొడక్షన్ ఫ్యాక్టరీని అతి త్వరలో ప్రారంభించడానికీ ప్లాన్ చేయడం కూడ మీకు ఎంతో ఉపయోగపడుతుంది. సేవా దృక్పథంతో ముందుకు వచ్చి మచిలీపట్నంలో పేద మహిళల అభ్యున్నతికి కృషి చేయడం ఎంతో అభినందించదగ్గ విషయం. సమాన కాలేజ్ ఆఫ్ డిజైన్ స్టడీస్ వారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తద్వారా పేద మహిళల అభ్యున్నతికి కృషి జరిగేలా చూస్తామని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నం ప్రజలు తప్పకుండా ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందుతారని ఆశిస్తున్నాం. ఈ కార్యక్రమం పూర్తిగా మేనేజింగ్ ట్రస్టీగా ఉన్న సమన మూసవి మార్గదర్శకత్వంలో నడుస్తుంది. ఈ సంస్థ నిర్వాహకులైన సమాన మూసవి, అల్తాఫ్ హుస్సేన్, మహ్మద్ ఇమ్రాన్, షీబా అబ్బాస్ కు నా హృదయ పూర్వక ధన్యవాదాలు. ఫ్యాషన్ పరిశ్రమ ప్రమాణాలకు అనుగుణంగా 60 రోజుల్లోనే తమ అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన మహిళా విద్యార్థులను కొల్లు రవీంద్ర అభినందించారు. ఈ కార్యక్రమంలో ఖాదీజా ఫౌండేషన్స్ ట్రస్ట్ సభ్యులు, కార్పొరేటర్ రాళ్ల కొట్టు రాము, ఇలియాస్ షా షా,అమీన్ విద్యార్థులు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చిన్నాపురంలో కొల్లు రవీంద్ర పర్యటన





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం నియోజకవర్గం చిన్నాపురం గ్రామంలో "బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ" గ్రామదర్శిని కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఇంటింటిని సందర్శిస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటు రాబోయే తెలుగుదేశం,జనసేన ఉమ్మడి ప్రభుత్వంలో ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు కదులుతున్న మాజీ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర . **కొల్లు రవీంద్ర మాట్లాడుతూ..** గత తెలుగుదేశం ప్రభుత్వంలో చిన్నాపురం గ్రామాన్ని ఎంతగానో అభివృద్ధి చేశామని, వీధి వీధికి సిసి రోడ్లు నిర్మాణం చేపట్టామని, చిన్నాపురం గ్రామ ప్రజల కల గుండేరు బ్రిడ్జిని కూడా తమ ప్రభుత్వంలోని నిర్మించామని తెలియజేశారు. రాబోయే ప్రభుత్వంలో చిన్నాపురం పంచాయతీని అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గోపు సత్యనారాయణ ,కుంచె నాని , కాగిత గోపాల్ రావు ,కాగిత వెంకటేశ్వరరావు , కేశన రమేష్,నరహరిశెట్టి శ్యాం,తలారి సోమశేఖర్ , రాజులపాటి వెంకటేశ్వరరావు , రాజులపాటి సత్యనారాయణ , పీనిశెట్టి నిరంజన్ , చలమల శెట్టి రమణ గారు, కాటం నాంచారయ్య , పెరువల్ల సత్యనారాయణ , కొక్కిలిగడ్డ రమేష్ గారు, చలమల శెట్టి ఫణి , తాడికొండ పరంజ్యోతి , విశ్వనాథపల్లి వెంకటేశ్వరరావు , కొప్పినేని నాని , పున్నారావు , చిట్టిపాలెం శివయ్య , పల్లపాటి సుబ్రహ్మణ్యం , తలారి రాంబాబు, ఊకంటి రాంబాబు , తెలుగు యువత సలీం , అయ్యప్ప , రాయన శివ ,దేవినేని సాయి తదితరులు పాల్గొన్నారు.

# జీవితం చాలా విలువైనది, ప్రతి ఒక్కళ్ళు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి - ఎంవి ఐ షేక్ మొహమ్మద్ రఫీ

● విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలి - ఎస్సై హనీఫ్





**కందుకూరు,కలంకౌంటర్ :** 35 వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా స్థానిక కందుకూరు పట్టణంలోని బి. ఆర్ ఆక్స్ ఫర్డ్ జూనియర్ కాలేజ్ విద్యార్థులతో కందుకూరు మోటారు వాహనముల తనిఖీ అధికారి ఎస్ కె యండి రఫీ ఆధ్వర్యంలో పట్టణంలో మాచవరం రోడ్ నందు ఆక్స్ఫర్డ్ కాలేజ్ నుండి గవర్నమెంట్ హాస్పిటల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం వి ఐ రఫీ మాట్లాడుతూ రహదారి భద్రత యొక్క ముఖ్య ఉద్దేశము ప్రతి ఒక్క వాహన చోదకుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల బారినపడకుండా మీరు, మీయొక్క కుటుంబసభ్యులు క్షేమంగా ఉండాలని అన్నారు. ముఖ్యం గా యువకులు, విద్యార్థులు, టూ వీలర్స్ మీద వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఓవర్ స్పీడ్ వెళ్లకుండా నెమ్మదిగా వెళ్లాలని జీవితం చాలా విలువైనదని వాహనదారులు డ్రైవింగ్ చేసేటపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,పాటించవలసిన నియమాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్.ఐ హనీఫ్ మాట్లాడుతూ ట్రిపుల్ రైడింగ్ చేయకూడదని, వాహనచోదకులు వాహనము నడుపునపుడు విధిగా లైసెన్స్ పొందిఉండాలని, విద్యార్థి దశనుండే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పొంది ఆచరించవలెనని తెలియచేసారు. ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థ ల చైర్మన్ ఉన్నం భాస్కరరావు,కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేంద్రబాబు, ప్రిన్సిపాల్స్ అబ్బూరి వెంకటేశ్వర్లు,షావుల్ హమీద్,ఇర్ఫాన్, తదితర ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు మరియు రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# మహారాష్ట్ర భక్తుల సత్సంగ్ లో పాల్గొన్న దేవకి

● దేవకిని ఘనంగా సన్మానించిన సత్సంగ్ భక్తులు





**శ్రీశైలం,కలంకౌంటర్ :** అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా శ్రీశైలం క్షేత్ర పరిధిలోని వాసవీవిహార్ నందు మహారాష్ట్ర ముంబాయ్, పూణేల నుంచి తరలివచ్చిన రామభక్తుల భక్తులు సత్సంగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అయోధ్యలో బాల రాముని విగ్రహా ప్రాణప్రతిష్ట సందర్భంగా ఈ నెల 21వ తేదీ నుండి 26 వరకు సత్సంగ్ లో అమృత పారాయణాలు, శివలీలపై ప్రవచనాలు ఉంటా యన్నారు. అనంతరం సత్రంలో సదస్సు ఏర్పాటు చేసుకోవడానికి సహకరించిన వాసవీసత్ర సము దాయం అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లును ఘనంగా సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో ఫిరాటా హరినామసప్తాహ మండల్ భారతదేశ అధ్యక్షుడు గణేష్ జీ మహరాజ్,కొత్త వెంకటేశ్వర్లు,కిషోర్,విద్యాసాగర్, జనార్ధన్, మార్కండేయులు, గణపతి, భక్తులు పాల్గొన్నారు.

# ఆదివారం హంగామా.. వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ భగవంత్కేసరి, డ్యాన్స్ రియాలిటీ షో సూపర్ జోడీ ప్రారంభం, జనవరి28నమీ జీ తెలుగులో!







**ఒంగోలు,కలంకౌంటర్ :** తెలుగుప్రేక్షకులకు సరికొత్త కాన్సెప్ట్తో అలరించే జీ తెలుగు ఈ ఆదివారం మరింత వినోదంఅందించేందుకు సిద్ధమైంది. థియేటర్లలో విడుదలై ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్న యాక్షన్ఎంటర్టైనర్ భగవంత్ కేసరి సినిమాను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా ఈ ఆదివారం అందిస్తోంది. అంతేకాదు, తెలుగు ప్రేక్షకుల ను బుల్లితెర, వెండితెరపై అలరిస్తున్న తారలు తమ జోడీతోకలిసి జంటగా తమలోని ప్రతిభను నిరూపించుకునేందుకు సూపర్ జోడీవేదికను అందిస్తోంది జీ తెలుగు. నందమూరి బాలకృష్ణ హ్యాట్రిక్ హిట్ భగవంత్కేసరి ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు మరియు మెగాప్రిన్స్ వరుణ్ తేజ్ ముఖ్య అతిథిగాసూపర్ జోడిప్రారంభం, ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు, జీతెలుగులో మాత్రమే! సక్సెస్ఫుల్ నాన్ఫిక్షన్ షోలతో అలరించిన జీ తెలుగు ఈఆదివారం సెలబ్రిటీ డ్యాన్స్ రియాలిటీ షో సూపర్ జోడిని ప్రారంభిస్తోంది. జీతెలుగులో జనవరి 28న టాలీవుడ్స్టార్ మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ముఖ్య అతిథిగా ప్రారంభం కానున్న సూపర్ జోడీ ప్రతిఆదివారం రాత్రి 9గంటలకు ప్రసారం కానుంది. చాలా రోజుల గ్యాప్ తర్వాత ప్రముఖ యాంకర్ ఉదయ భాను జీతెలుగు సూపర్ జోడి షోతో రీఎంట్రీ ఇవ్వనున్నారు. ఈ షోకి న్యాయనిర్ణేతలుగా ఎవర్గ్రీన్నటి మీనా, ప్రముఖ కొరియోగ్రాఫర్ రఘుమాస్టర్, హీరోయిన్శ్రీదేవి విజయ్ కుమార్ వ్యవహరించనున్నారు. ప్రేక్షకులను మెప్పించి బ్లాక్బస్టర్ హిట్గా నిలిచినభగవంత్ కేసరి సినిమాను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా జీ తెలుగు అందిస్తోంది. అనిల్రావిపూడి దర్శకత్వంలో రూపొందినఈ సినిమా కథ జైలు నుండి విడుదలైన మాజీ పోలీస్అధికారి నేలకొండ భగవంత్ కేసరి(బాలకృష్ణ) పాత్ర చుట్టూ తిరుగుతుంది. ఈ సినిమాలో నందమూరి బాలకృష్ణ, కాజల్ అగర్వాల్, శ్రీలీలప్రధానపాత్రల్లో నటించగా అర్జుల్ రాంపాల్, పి.రవిశంకర్, ఆర్. శరత్ కుమార్, రఘుబాబుఇతర కీలకపాత్రల్లో నటించారు. యాక్షన్, ఎమోషన్స్,కెమిస్ట్రీ అన్నింటి మేళవింపుగా సాగిన భగవంత్ కేసరి సినిమా వరల్డ్ టెలివిజన్ప్రీమియర్గా మీ జీ తెలుగులో ఈ ఆదివారం సాయంత్రం 5.30 గంటలకు ప్రసారంకానుంది. ఈ సందర్భంగా జీ తెలుగు 'బనావో బేటీకో షేర్' కాంటెస్ట్నినిర్వహిం చనుంది. ఈ పోటీలో విజేతలుగా నిలిచిన వారు సర్ప్రైజ్ గిఫ్ట్ని పొందుతారు. భగవంత్ కేసరిసినిమా చూడండి.. మీరు కూడా ఈ పోటీలో పాల్గొనండి, మీజీ తెలుగులో!

# సామాజిక, ఆర్థిక ప్రగతిని నిర్దేశించే విలువైన సాధనమే ఓటు - గవర్నర్ అబ్దుల్ నజీర్




**విజయవాడ, కలంకౌంటర్ :** సామాజిక, ఆర్థిక ప్రగతిని నిర్దేశించే విలువైన సాధనమే ఓటు అని గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. ఓటు అనే ఆయుధం ద్వారా ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలన్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవంలో సీఎస్ జవహర్ రెడ్డి, సీఈవో ముకేష్ కుమార్?తో కలిసి గవర్నర్ పాల్గొన్నారు. ఓటరు నమోదులో ఉత్తమ పనితీరు కనబరిచిన కలెక్టర్లకు పురస్కారాలు అందజేశారు. యువ ఓటర్లకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. భవిష్యత్?కు పునాది వేసే ప్రజాస్వామ్య ఉత్సవంలో ఓటర్లందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఓటు హక్కు ద్వారా దేశ భవిష్యత్?ను మార్చుడంలో ప్రతి పౌరుడిదీ ప్రధాన పాత్ర. ఓటు వేయడం అనేది పౌరుడి ప్రధాన బాధ్యత కూడా. దేశ అభివృద్ధి గమనాన్ని నిర్దేశించడంలో పౌరులు అంతా తమ బాధ్యతను నెరవేర్చాలి. సామాజిక, ఆర్థిక ప్రగతిని నిర్దేశించే విధానాలు సక్రమంగా ఉండాలంటే పౌరులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి. ప్రతి పౌరుడు ఓటు హక్కును వినియోగించుకుని దేశ భవిష్యత్?ను నిర్దేశించడంలో ప్రధాన పాత్రను పోషించాలి. ఓటు అనే వెలకట్టలేని విలువైన ఆయుధంతో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి. మన ప్రతినిధిని ఓటు ద్వారా ఎన్నుకోవడం అంటే మన హక్కులను మనం రక్షించుకోవడమే. భవిష్యత్?కు పునాది వేసే ప్రజాస్వామ్య ఉత్సవంలో ఓటర్లంతా పాల్గొనా లని గవర్నర్ అబ్దుల్ నజీర్ పిలుపునిచ్చారు. భారత్?లో ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం ఉందని, ఇందులో ఓటు హక్కు చాలా కీలకమని సీఎస్ కె. ఎస్ జవహర్ రెడ్డి అన్నారు. ప్రజలకు ఓటు హక్కు కల్పించేలా మన ప్రజాస్వామ్యం రూపుదిద్దుకుందని తెలిపారు. 1949లో రాజ్యాంగం అమల్లోకి వచ్చినప్పుడే మనకు ఓటు హక్కు వచ్చేలా నిర్ణయం తీసుకున్నారన్నారు. 1989లో ఓటు హక్కు వయస్సును 21 నుంచి 18 ఏళ్లకు కుదించారని తెలిపారు. సుప్రీం అధికారాలు అన్ని ప్రజల వద్దే ఉన్నాయన్నారు. ఓటు హక్కు ద్వారానే అది నాయకత్వానికి బదిలీ అవుతుందని అన్నారు. ప్రజలకు ఓటు అనే సార్వభౌమాధికారం ఉందన్న ఆయన దేశాలు అభివృద్ధి చెందాలంటే ఓటు వేయడం చాలా ముఖ్యమని సీఎస్ కె. ఎస్. జవహర్రెడ్డి అన్నారు.

# ప్రలోభాలకు లొంగకుండా ఓటును సద్వినియోగం చేసుకోవాలి.. ప్రిన్సిపాల్ జగన్మోహన్రావు





**బంటుమిల్లి,కలంకౌంటర్ :** బంటుమిల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం జాతీయ ఓటర్ దినోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ ఓటరు దినోత్సవ వేడుకకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యస్ జగన్మోహన్రావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ముందుగా ప్రిన్సిపాల్ డాక్టర్ జగన్మోహన్రావు మాట్లాడుతూ ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ఓటు హక్కు కలిగిన విద్యార్థులు ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైస్ ప్రిన్సిపాల్ దేవరాజు మాట్లాడుతూ ఓటుహక్కు రాజ్యాంగం కల్పించిన హక్కని ఆ హక్కును సద్విని చేసుకోవాలని అన్నారు ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఆర్ హిమాలనీ దేవి మాట్లాడుతూ యువర్ ఓటు యువర్ వాయిస్ అనే నినాదం ఇచ్చారు కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులతో ప్రిన్సిపాల్ జగన్మోహన్రావు ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు.

## గంగానమ్మకు ప్రత్యేక పూజలు




**మచిలీపట్నం కల్చరల్, కలంకౌంటర్ :** మచిలీపట్నం రేవతి సెంటర్ లో వేంచేసి ఉన్న శ్రీ గంగానమ్మ తల్లి దేవాలయంలో పౌర్ణమి సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు అభిషేకాలు నిర్వహించారు. కంతంరాజు భాస్కర్ శర్మ అర్చకత్వంలో కొౖరపాటి శ్రీనివాస్, శ్రీదేవి దంపతులు విజయలక్ష్మి లు అమ్మవారికి చెరుకు రసం,పంచదార,తేనె మొదలైన ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. ఆలయ బాధ్యులు అయినాల లక్ష్మణరావు ఆధ్వర్యంలో అన్న సమారాధన నిర్వహించారు.






# అట్టహాసంగా వెలంపల్లి కార్యాలయం ప్రారంభం







**విజయవాడ సెంట్రల్,కలంకౌంటర్ :** సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త వెలంపల్లి శ్రీనివాసరావు కార్యాలయాన్ని ప్రారంభించిన సజ్జల రామకృష్ణ రెడ్డి పాల్గొన్న సెంట్రల్ శాసన సభ్యులు మల్లాది విష్ణు,మంత్రి జోగి రమేష్,ఎంపి కేశినేని నాని,మాజీ మంత్రి పేర్ని నాని,రాజ్యసభ సభ్యుడు అయోధ్య రామిరెడ్డి,ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, రుహుల్లా,సమన్వయకర్తలు దేవినేని అవినాష్,షేక్ అసిఫ్,స్వామి దాసు,నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి,డిప్యూటీ మేయర్లు అవుతూ శైలజ రెడ్డి,బెల్లం దుర్గా,వివిధ డివిజన్ల కార్పొరేటర్లు వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు,పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు,నాయకులు,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. సెంట్రల్ ఇంచార్జ్ వెలంపల్లి... తక్కువ సమయంలో ఆఫీస్ ప్రారభించుకోడం సంతోషంగా ఉంది. నాయకులు,కార్యకర్తలు సహకరించాలి. అందరం విష్ణు అన్న నాయకత్వంలో ముందుకు వెళ్లి సెంట్రల్ నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ జండా ఎగరవేద్దాం. ఎంపి కేశినేని నాని, ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్న నాయకత్వంలో ముందుకు వెళ్దాం. మల్లాది విష్ణు కామెంట్స్ రాష్ట్రంలో గెలిచే మొట్ట మెదటి సీటు సెంట్రల్. వెలంపల్లిని గెలిపించేందుకు కృషి చేస్తా.. నాయకులు కార్యకర్తలు వెలంపల్లికి గెలుపుకు కృషి చెయ్యాలి.

# ఓట్ల లెక్కింపు కేంద్రాలు ఏర్పాటుకు కళాశాల భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ




**బాపట్ల,కలంకౌంటర్ :** జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ లు బాపట్లలోని ఆచార్య ఎన్ జి రంగ విశ్వవిద్యాలయ కళాశాలలో స్ట్రాంగ్ రూమ్, ఓట్ల లెక్కింపు కేంద్రాలు ఏర్పాటుకు పరిశీలించారు. ఎన్నికల మార్గదర్శకాలను అనుసరించి స్ట్రాంగ్ రూమ్ లో ఉండాలని, ఈవీఎం యంత్రాలకు పటిష్ట భద్రత కల్పించాలని, స్ట్రాంగ్ రూమ్ నుంచి ఓట్ల లెక్కింపు కేంద్రం సమీపంలోనే ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని, బాపట్ల జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాలకు 24 హాల్స్ ఉండాలని అధికారులకు సూచించారు. ఎన్నికల ముందు, తదుపరి ఈవిఏం యంత్రాలు తరలింపు, స్ట్రాంగ్ రూములకు చేర్చడంపై ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. అడిషనల్ ఎస్పి పి.మహేష్, జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకటరమణ , డి.ఎస్.బి ఇన్స్పెక్టర్ వి.సూర్యనారాయణ , వ్యవసాయ కళాశాల డీన్, ప్రధానాచార్యులు శ్రీనివాసరావు , ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కృష్ణకాంత్ తదితరులు పాల్గొన్నారు.




# కావడి సేవ




**మచిలీపట్నం,కలంకౌంటర్ :** కార్తికేయ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారి ఆరు శక్తి క్షేత్రాల్లో జరుగు ఉత్సవం "తైపూసం కావడీ సేవ నగరోత్సవ మహోత్సవ" కార్యక్రమంలో మాజీ మంత్రి కొల్లు రవీంద్ర,మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, కార్పొరేటర్ దీంటకుర్తి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన అంగన్వాడీలు


- డా. పూనూరు గౌతమ్ రెడ్డి ఆధ్వర్యంలో సజ్జలకు ఘన సన్మానం చేసిన అంగన్వాడీ టీచర్లు



**గుంటూరు,కలంకౌంటర్ :** సుధీర్ఘ పోరాటాల తర్వాత ప్రభుత్వం అంగన్వాడీ యూనియన్ ల చర్చలల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు సమ్మెను విరమించిన అంగన్వాడీ టీచర్లు శుక్రవారం మధ్యాహ్నం తాడేపల్లిలోని ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి కార్యాలయంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి అంగన్వాడీ టీచర్లు వై ఎస్ ఆర్ టీ యూ సీ రాష్ట్ర అధ్యక్షులు డా. పూనూరు గౌతమ్ రెడ్డి ఆధ్వర్యంలో సజ్జల రామకృష్ణారెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి పుష్ప గుచ్ఛం ఇచ్చి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఏ పి అంగన్వాడీ వర్కర్స్ %డ% వర్కర్స్ అసోసియేషన్ యూనియన్ నాయకులు ప్రేమ, హెల్డా మాట్లాడుతూ మా సమస్యలను సానుకూలంగా స్పందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. వేసవి సెలవులకు టి హెచ్ ఆర్ ఇచ్చి బెనిఫైషరీస్ కు ఇబ్బంది కలగకుండా సెలవులు ప్రకటించాలని, మెడికల్ సెలవులతో కూడిన వేతనం ఇవ్వాలని కోరారు. గ్రాట్యుటీ వర్కర్స్ కు లక్ష ఇరవై వేలు, హెల్పర్కు 50వేలు చెల్లించేందుకు అంగీకారం, అంగన్వాడీ లను వేదిస్తున్న యాప్ ల స్థానంలో ఒకే యాప్ ద్వారా వివరాలు సేకరణ కు అంగీకరించడం, రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అన్ని సంక్షేమ పథకాలు మాకు వర్తింప చేయడం సంతోషమన్నారు. రిటైర్డ్ మెంట్ వయస్సు అంగన్వాడీ లకు 62 ఏళ్లకు పెంచడం పై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో వై ఎస్ ఆర్ టి యు సీ జోనల్ ఇంచార్జి ఎన్. రాజారెడ్డి, ప్రదీప్, నరహరి శెట్టి శ్రీహరి అంగన్వాడీ యూనియన్ నాయకులు కే. చిన్నమ్మ, జే. హెల్డా, జే. గంగవతి, ఎల్. శాంతి, కే. అనురాధ, బి. విజయకుమారి, క్రిస్టినా మామ, దుర్గ తదితరులు పాల్గొన్నారు.



# ఓటే మనందరి ఆయుధం

● తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపు

**అమరావతి,కలంకౌంటర్ :** రాష్ట్రంలో ప్రజాపాలన తీసుకు రావడానికి ప్రజలందరికీ ఉన్న ఏకైక ఆయుధం ఓటేనని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గుర్తు చేశారు. దీనిని సద్వినియోగించుకొని, వైసీపీ సైకో పాలన అంతమొందించడంలో యువ ఓటర్లంతా కీలకపాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆయన గురువారం ప్రకటన విడుదల చేశారు. మన ఓటే మన భవిష్యత్తు అని ప్రతిఒక్కరూ గుర్తు పెట్టుకోవాలన్నారు. వైసీపీ నిరంకుశత్వ పాలన పోవాలంటే ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. 18 ఏళ్లు నిండిన అర్హులైన యువతీ, యువకులంతా స్వచ్ఛందంగా ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. తెలుగుదేశం అధినేత చంద్రబాబునాయుడు – జనసేన అధినేత పవన్ కల్యాణ్ సారధ్యంలో యువతరం ఆకాంక్షలు, ఆశయాలను నెరవేర్చే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలన్నారు. రాష్ట్రంలో కొత్త పరిశ్రమలతో యువతకు ఉపాధి అవకాశాలు, సంపద పెంపుతో మెరుగైన సంక్షేమం కావాలంటే తెలుగుదేశం– జనసేన ప్రభుత్వాన్ని గెలిపించాలని నారా లోకేష్ కోరారు. ప్రతి జిల్లా సమగ్ర అభివృద్ధి, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ టీడీపీకే సాధ్యమన్నారు. చంద్రబాబు నాయకత్వంలో ఏర్పాటు కానున్న ప్రజా ప్రభుత్వంలో అంతా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రజల భవిష్యత్ వారి ఓటు పైనే ఆధారపడి ఉందని, దీని ప్రాధాన్యతను అంతా గుర్తెరగాలని స్పష్టం చేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికలు పారదర్శకంగా, శాంతి యుతంగా జరిగేందుకు ప్రజలు అధికార యంత్రాంగానికి సహకరించాలని లోకేష్ విజ్ఞప్తి చేశారు.






# జాతీయ ఓటర్ల దినోత్సవంలో కలెక్టర్ రాజా బాబు

–మచిలీపట్నం

కల్చరల్,కలంకౌంటర్ :

# దేవాదాయ శాఖ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా తెలిసిన దేవకి

**విజయవాడ, కలంకౌంటర్ :** రాష్ట్ర దేవాదాయ శాఖ కమీషనర్ ఎస్ సత్యనారాయణ ను విజయవాడ దేవాదాయ శాఖ కార్యాలయం నందు వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.



# మాజీ సీఎం కేసీఆర్ పై కేసు నమోదు చేయండి: హైకోర్టు

**హైదరాబాద్,కలంకౌంటర్ :** బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎక్సెలెన్స్ సెంటర్ ఏర్పాటు కోసం గత ప్రభుత్వం కోకాపేటలో 11 ఎకరాల స్థలం కేటాయింపు విషయంలో ఆ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్‌పై కేసు నమోదు చేయాల్సిందిగా గురువారం హైకోర్టు ఆదేశించింది. అప్పటి రెవెన్యూ సెక్రటరీ నవీన్ మిట్టల్, ప్రధాన కార్యదర్శిపైనా కేసులు నమోదు చేయాలంటూ రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ డైరెక్టర్ జనరల్‌ను ఆదేశించింది. తదుపరి విచారణను మరో పిటిషన్ (నెం. 45/2024) తో అటాచ్ చేస్తున్నట్లు డివిజన్ బెంచ్ క్లారిటీ ఇచ్చింది. ఈ భూమి లావాదేవీలతో సంబంధం ఉన్న రెవెన్యూ శాఖ అధికారులను కూడా జవాబుదారీ చేయాలంటూ బెంచ్ నొక్కిచెప్పింది. కోకాపేటలో (సర్వే నెం. 239, 240) బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎక్సెలెన్స్ అండ్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ సెంటర్ కోసం 11 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ గతేడాది ఒక మెమో (నెం. 12425) లాండ్ అడ్మినిస్ట్రేషన్ విభాగం నుంచి జారీ అయింది. ఈ ఉత్తర్వుల మేరకు రంగారెడ్డి జిల్లా అప్పటి కలెక్టర్ ఒక్కో ఎకరానికి రూ. 3.42 కోట్ల చొప్పున మార్కెట్ విలువ ప్రకారం మొత్తం 11 ఎకరాలకు రూ. 37.53 కోట్ల మేర ధరను ఫిక్స్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. కానీ ఈ భూమి ధర మొత్తం రూ. 1100 కోట్ల మేర ఉంటుందని, అతి చౌకకు బీఆర్ఎస్ పార్టీకి కట్టబెట్టడాన్ని సవాలు చేస్తూ వెంకట్రామిరెడ్డి దాకలు చేసిన ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని సవాలు చేస్తూ వెంకట్రా మిరెడ్డి గతంలో హైకోర్టులో పిటిషన్‌ను దాఖలు చేశారు. చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని డివిజన్ బెంచ్ ఈ పిటిషన్‌ను గురువారం విచారించి పై ఉత్తర్వులు ఇచ్చింది. ఈ పిటిషన్‌పై గతంలో విచారణ జరగ్గా, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ తరపున హాజరైన న్యాయవాది గతేడాది ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల మేరకు సీసీఎల్‌ఏకు లేఖ రాశానని మే 16న కోర్టుకు వివరించారు. సీసీఎల్‌ఏ సైతం ఈ భూమి విషయంలో తెలంగాణ స్టేట్ లాండ్ మేనేజ్‌మెంట్ అథారిటీకి లేఖ రాసిందని, పరిశీలన అనంతరం సానుకూలంగా సిఫారసు చేసిందని గుర్తుచేశారు. ఈ లావాదేవీలకు కొనసాగిం పుగా హెచ్ఎండీఏ సైతం 11 ఎకరాలను కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నదని తెలిపారు. తాజా విచారణలో చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని డివిజన్ బెంచ్ పిటిషనర్ తరఫునా, బీఆర్ఎస్ తరఫునా హాజరైన న్యాయవాదుల వాదనలను పరిగణనలోకి తీసుకుని పార్టీ అధినేత, అప్పటి ప్రధాన కార్యదర్శి, అప్పటి రెవెన్యూ సెక్రటరీ, బాధ్యులైన మరికొద్దిమంది రెవెన్యూ అధికారులపై కేసులు నమోదు చేయాలంటూ ఏసీబీ డైరెక్టర్ జనరల్‌కు ఆదేశాలు ఇచ్చింది.

# బిజెపి నీ బలోపేతం చేస్తా ఉన్నం భాస్కరరావు..



**కందుకూరు,కలంకౌంటర్ :** విజయవాడలోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో గురువారం కందుకూర్ బిఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల అధినేత ఉన్నమ్ భాస్కరరావు పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా పురందరేశ్వరి మాట్లాడుతూ, పార్టీ పటిష్టతకు, ప్రాభవానికి, అంకితభావంతో, సమైక్యంగా, సమున్నతంగా అందరూ కలిసి కృషి చేయాలని ఆమె సూచించారు. బిజెపి నేత ఉన్నం మాట్లాడుతూ కందుకూరు పార్టీ ని కేంద్రం,రాష్ట్రం లో అధికారంలోకి తీసుకు వచ్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఉన్నం భాస్కరరావు చెప్పరూ ప్రధాని మోదీ నాయకత్వం లో దేశంలో చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలిజేసిపర్టీ పటిష్టత కు పాయుపడతానని తెలిపారు.కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర బాధ్యులు తోబాటు, జిల్లా అధ్యక్షులు సీపారెడ్డి వంసీదర్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి నాయకులు తోగంటి శ్రీనివాసరావు పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి చుంది మురళీ ధర్ ఉపాధ్యక్షుడు మాల్యాద్రి నాయుడు కార్యదర్శి వేములపల్లి శ్రీధర్ ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు మాతోరి రమేష్ నాయుడు నాయకులు గొడ్డేటి రాఘవ, కె అజయ్ రెడ్డి,కందుకూరు భాజపా నేతలు మన్నేపల్లి వరప్రసాదరావు, జే. వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.




# మంత్రి రోజా సీటు గల్లంతే?

**విజయవాడ,కలంకౌంటర్ :** మంత్రి ఆర్కే రోజా ఈసారి ఎన్నికల్లో పోటీ చేయాలని, జగన్ ఎలాగైనా తనకు టికెట్ కేటాయిస్తారని బలమైన విశ్వాసంతో ఉన్నారు. కానీ ఈసారి రోజాకు టికెట్ ఇచ్చే అవకాశాలు కనిపించడం లేదు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో మంత్రి రోజాను తప్పించే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. నగరి నియోజకవర్గం నుండి టికెట్ ఆశిస్తున్న రోజాకు ఈసారి ఎట్టి పరిస్థితులలోనూ టికెట్టు దొరకదని తాజా పరిస్థితులను బట్టి అర్థమవుతుంది. అయితే వైసిపి హై కమాండ్ త్వరలో ఐదవ జాబితాను ప్రకటించనున్న నేపథ్యంలో రోజా తో పాటు పలువురు నేతలలో టికెట్ పై టెన్షన్ కొనసాగుతుంది. రోజాకు నగరి నుంచి టికెట్ కేటాయించకున్నా మరొక స్థానం నుంచి అయినా టికెట్ ఇస్తారా లేదా అన్నది కూడా క్లారిటీ లేదు. అయితే ఆమెకు అసలే టికెట్ ఇవ్వరని కూడా జోరుగా ప్రచారం జరుగుతుంది. అయితే రోజాకు టికెట్ కేటాయించకపోవడం వెనుక ఇద్దరు మంత్రులు ఉన్నారని చర్చ జరుగుతుంది. నగరిలో రోజా పనితీరుపై ఉన్న అసంతృప్తి, నియోజకవర్గం లో సొంత క్యాడర్ నుంచి వినిపిస్తున్న వ్యతిరేక గళం, నగరిలో గ్రూప్ రాజకీయాలు, రోజాపై, ఆమె సోదరుడి పై ఉన్న అవినీతి ఆరోపణలు వెరసి ఆమెకు టికెట్ రాదని తెలుస్తుంది.



తెలుగుదేశం పార్టీలో రాజకీయ ఆరంగేట్రం చేసిన రోజా టిడిపిలో తెలుగు మహిళ అధ్యక్షురాలిగా పనిచేసి, ఆ తరువాత రాజకీయ పరిణామాల నేపథ్యంలో వైసీపీలో చేరారు. 2004లో టిడిపి నుంచి పోటీ చేసి ఓటమిపాలైన రోజా 2009లోనూ టికెట్ ఆశించారు. అయితే టిడిపి 2009లో రోజాకు టికెట్ ఇవ్వకపోవడంతో టిడిపికి గుడ్ బై చెప్పిన రోజా 2014 ఎన్నికలలో వైసిపి నుండి పోటీ చేసి విజయం సాధించారు. దీంతో తొలిసారి అసెంబ్లీలో అడుగు పెట్టినప్పటికీ వైసిపి అధికారంలో లేకపోవడంతో ప్రతిపక్ష ఎమ్మెల్యేగానే ఉండిపోవలసి వచ్చింది. ఆపై 2019లో మళ్లీ నగరి నియోజకవర్గం నుండి పోటీ చేసిన రోజా మరోమారు విజయం సాధించారు. జగన్ తొలి మంత్రివర్గంలో రోజాకు స్థానం దక్కలేదు కానీ రెండవసారి మంత్రివర్గ విస్తరణలో రోజాకు టూరిజం శాఖ మంత్రిగా అవకాశం ఇవ్వడంతో ప్రస్తుతం మంత్రిగా కొనసాగుతున్న రోజా వైసీపీ నుండి నగరి టికెట్ ఆశిస్తున్నారు. అయితే రోజా కి వ్యతిరేకంగా జడ్పీటీసీలు ఎంపీటీసీలు గళం వినిపిస్తున్నారు. అంతే కాదు రోజా సోదరుడు కుమారస్వామి తమ వద్ద పదవి ఇప్పిస్తానని డబ్బులు తీసుకున్నారంటూ బహిరంగ ఆరోపణలు చేస్తున్నారు. రోజాకు సీటు ఇవ్వద్దని అక్కడ జరుగుతున్న రచ్చ నేపథ్యంలో రోజా సీటు గల్లంతవుతుందని టాక్ వినిపిస్తుంది.

# 10లక్షల సి ఎం రిలీఫ్ ఫాండ్ ఎల్ ఓ సి అందజేసిన మంత్రి సురేష్

**పొన్నలూరు,కలంకౌంటర్ :** మండలం భోగనంపాడు పంచాయతి పరిధిలోని చెరువుకొమ్ముపాలెం గ్రామంలో ని పిల్లి మనీషా లివర్ మార్పిడి కొరకు మంత్రి ఆదిమూలపు సురేష్ ని కలిసి సహాయం చేయవసలిందిగా విన్నవించుకోవడం జరిగింది. మంత్రి వెంటనే సీఎంఓ కార్యలయం ను సంప్రదించి సిఎంరిలీఫ్ ఫాండ్ ట్రస్ట్ వారితో మాట్లాడి 10 లక్షలకు LOC అందజేయడం జరుగింది. ఇంత సహాయం చేసినందుకు వారి కుటుంబ సభ్యులు మంత్రి సురేష్ ని కలసి వారి కుటుంబాన్ని ఆదుకున్నందుకు ధన్యవాదాలు తెలియజేయడమైంది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండాబత్తిన మాధవ్ , పొన్నలూరు మండల పార్టీ అధ్యక్షులు పల్లపోతు బాలకోటిరెడ్డి , JCS% మండల కన్వీనర్ పిల్లి తిరు పతి రెడ్డి, తదితరులు పాల్గొనడం జరిగింది.



# రియల్ హీరో గిద్దలూరు తాసిల్దార్ డి సీతారామయ్య



**కందుకూరు,కలంకౌంటర్ :** జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయిలో ప్రకాశం జిల్లా నుంచి ఉత్తమ ఏఈఆర్ఓ గా ఎంపికై రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతులు మీదుగా ప్రశంసా పత్రం ను గిద్దలూరు తహశీల్దార్ దుగ్గెంపూడి సీతారామయ్య అందుకున్నారు. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ గవర్నర్ చేతుల మీదగా ఉత్తమ ఏఈఆర్ఓగాప్రశంసా పత్రం అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.రెవెన్యూ సిబ్బంది పలువురు సీతారామయ్యకు అభినందనలు తెలిపారు.











ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ
నూతన కార్యవర్గ సభ్యుల
ప్రమాణ స్వీకార మహోత్సవ
శుభసందర్భంగా హార్థిక శుభాకాంక్షలు
గౌ.శ్రీ చిన్ని రామ సత్యనారాయణ గారు
అధ్యక్షులు : ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ
గౌ.శ్రీ జయంతి వెంకటేశ్వర్లు గారు
ప్రథమ అధ్యక్షులు : ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ
వెంట్రప్రగడ వీరాంజనేయులు
ప్రి.ఆర్.ఓ. ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ (ఆంధ్రప్రదేశ్), కార్యదర్శి : ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ
వర్కింగ్ ప్రెసిడెంట్ - కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘము


ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ
ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా
ప్రమాణస్వీకారం చేయుచున్న
శ్రీ చిన్ని రామ సత్యనారాయణ గారికి
హృదయపూర్వక
శుభాకాంక్షలు
బుశ్శెట్టి వెంకటేశ్వరరావు
తాడికొండ మండల ఆర్యవైశ్య సంఘం
అధ్యక్షులు


ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ
ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇండస్ట్రీ కమిటీ చైర్మన్ గా
ప్రమాణస్వీకారం చేయుచున్న
శ్రీ బుశ్శెట్టి వెంకటేశ్వరరావు గారికి
హృదయపూర్వక
శుభాకాంక్షలు
పోలిశెట్టి మల్లిఖార్జునరావు
తాడికొండ మండల ఆర్యవైశ్య సంఘం
గౌరవ అధ్యక్షులు


ప్రమాణ స్వీకార మహోత్సవ శుభాకాంక్షలు
శ్రీ టి.జి. వెంకటేష్ గారు
రాజ్యసభ సభ్యులు
శ్రీ చిన్ని రామ సత్యనారాయణ గారు
అధ్యక్షులు,
ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ
శ్రీ జయంతి వెంకటేశ్వర్లు గారు
గౌరవాధ్యక్షులు,
ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ
శ్రీ పల్లపోతు వెంకటేశ్వర్లు గారు
ఆర్గనైజింగ్ సెక్రటరీ
ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ
ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ
రాష్ట్ర అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేస్తున్న
శ్రీ చిన్ని రామ సత్యనారాయణ గారికి
గౌరవాధ్యక్షులు శ్రీ జయంతి వెంకటేశ్వర్లు గారికి
మరియు నూతన పాలక వర్గానికి
ప్రమాణ స్వీకార మహోత్సవ శుభాకాంక్షలు
మెంటా వీర బ్రహ్మం గుప్తా
ఉపాధ్యక్షులు :
ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ


ప్రమాణ స్వీకార మహోత్సవ శుభాకాంక్షలు
శ్రీ టి.జి. వెంకటేష్ గారు
రాజ్యసభ సభ్యులు
శ్రీ చిన్ని రామ సత్యనారాయణ గారు
అధ్యక్షులు,
ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ
శ్రీ జయంతి వెంకటేశ్వర్లు గారు
గౌరవాధ్యక్షులు,
ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ
ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ
రాష్ట్ర అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేస్తున్న
శ్రీ చిన్ని రామ సత్యనారాయణ గారికి
గౌరవాధ్యక్షులు శ్రీ జయంతి వెంకటేశ్వర్లు గారికి
మరియు నూతన పాలక వర్గానికి
ప్రమాణ స్వీకార మహోత్సవ శుభాకాంక్షలు
బొగ్గవరపు వెంకట రాజారావు
అధ్యక్షులు :
ఎన్.టి.ఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం,
వత్సవాయి
వత్సవాయి పోస్ట్ & మండలం, ఎన్.టి.ఆర్ జిల్లా
సెల్ : 98483 49381


ప్రమాణ స్వీకార మహోత్సవ శుభాకాంక్షలు
శ్రీ టి.జి. వెంకటేష్ గారు
రాజ్యసభ సభ్యులు
శ్రీ చిన్ని రామ సత్యనారాయణ గారు
అధ్యక్షులు,
ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ
శ్రీ జయంతి వెంకటేశ్వర్లు గారు
గౌరవాధ్యక్షులు,
ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ
ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ
రాష్ట్ర అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేస్తున్న
శ్రీ చిన్ని రామ సత్యనారాయణ గారికి
గౌరవాధ్యక్షులు శ్రీ జయంతి వెంకటేశ్వర్లు గారికి
నూతన పాలక వర్గానికి ప్రమాణ స్వీకార మహోత్సవ
శుభాకాంక్షలు
కంచర్ల ముత్య ప్రసాద్
ప్రముఖ న్యాయవాది
ఉపాధ్యక్షులు : ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ
మాజీ చైర్మన్ : ఏ.ఎం.సి, తిరువూరు
ఎన్ టీ ఆర్ జిల్లా


ప్రమాణ స్వీకార మహోత్సవ శుభాకాంక్షలు
శ్రీ టి.జి. వెంకటేష్ గారు
రాజ్యసభ సభ్యులు
శ్రీ చిన్ని రామ సత్యనారాయణ గారు
అధ్యక్షులు,
ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ
శ్రీ జయంతి వెంకటేశ్వర్లు గారు
గౌరవాధ్యక్షులు,
ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ
ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ
రాష్ట్ర అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేస్తున్న
శ్రీ చిన్ని రామ సత్యనారాయణ గారికి
గౌరవాధ్యక్షులు శ్రీ జయంతి వెంకటేశ్వర్లు గారికి
ప్రమాణ స్వీకార మహోత్సవ
శుభాకాంక్షలు
పల్లపోతు వెంకటేశ్వర్లు
ఆర్గనైజింగ్ సెక్రటరీ
ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ

జై వాసవి..!





# ప్రమాణ స్వీకార మహోత్సవ శుభాకాంక్షలు

జై జై వాసవి..!













**విశ్వజనని లోకమాత శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి అమ్మవారి ఆశీస్సులతో...**

2017-18 వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ నందు ఏవీఎస్ వీకేవీస్పీ కడప క్లబ్ ((కోడ్ 2977) చార్టెడ్ ప్రెసిడెంట్ గా...2019 వి206ఎ డిస్ట్రిక్ నందు జోన్ చైర్మన్ గా... 200-2021 - వి206ఎ రీజియన్ చైర్మన్ గా, అంతర్జాతీయ అధ్యక్షుల పిలుపు మేరకు నాలుగు వెండి బహుమతులు అందుకున్న వాసవియన్ నాయకుడిగా 2021-2023 శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం, కడపవైస్ ప్రెసిడెంట్ గా 2021-2024 కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శిగా 2022 నుండి ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శిగా 2023 నుండి అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు పవిత్ర స్మృతి పరిరక్షణ సమితి, కడప జిల్లా అధ్యక్షునిగా తన బాధ్యతలు నిర్వహిస్తూ... నేడు ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ వైస్ చైర్మన్‌గా... ప్రమాణ స్వీకారం చేయుచున్న మా ఆత్మీయులు గౌ॥ శ్రీ **పడుచూరి వెంకటేశ్వర్లు** గారికి శుభాకాంక్షలు, శుభాభినందనలు తెలియజేస్తున్నాము.

వారికి శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి అమ్మవారి కరుణ కటాక్షాలు ఎల్లవేళా కలిగి ఉండాలని కోరుకుంటూ.... వారు మరిన్ని ఉన్నతమైన పదవులను అలంకరించి, ఆర్యవైశ్యుల సమస్యలపై ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా, గట్టిగా కృషి చేయుటకు, మరింత శక్తిని, ధైర్యాన్ని, అమ్మవారు వారికి కల్పించాలని కోరుకుంటున్నాము.

గౌ॥ శ్రీ **పడుచూరి వెంకటేశ్వర్లు** గారు
ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ
పొలిటికల్ విభాగం వైస్ చైర్మన్



**కాంబోజి గంగ శివ సాయి తేజ**
ఆడిటర్ - కడప



**కొట్రా వెంకట సంపత్ కుమార్**
మాజీ కోశాధికారి
శ్రీ ఆర్యవైశ్య యువజన సంఘం - కడప



**తులసి సుధాకర్ శ్రేష్ఠి**
వైస్ ప్రెసిడెంట్ - కడప జిల్లా
ఆర్యవైశ్య సంఘం



**సూరె సుబ్బారావు శ్రేష్ఠ**
మాజీ ప్రధాన కార్యదర్శి
వాసవి క్లబ్స్ వి206ఎ



**జి. లక్ష్మయ్య**
ప్రెసిడెంట్ - వాసవి క్లబ్ ఇంటర్నేషనల్
ఎవిఎస్ వికెఎస్‌పి కడప క్లబ్



**నారాయణ సురేష్ (ఎన్.ఎస్)**
సంఘం సభ్యులు - శ్రీ ఆర్యవైశ్య సంఘం - కడప
మాజీ అధ్యక్షులు - ఏవీఎసన వీకేవీస్పీ కడప క్లబ్ (2019)



**పడుచూరి సుబ్బారావు**
సభ్యులు
శ్రీ ఆర్యవైశ్య యువజన సంఘం - కడప



**పెసల వేణుగోపాలరావు**
కోశాధికారి
శ్రీ ఆర్యవైశ్య యువజన సంఘం - కడప



**పబ్బతి గోపాల్**
వాసవియన్ కేసీజీఎఫ్ శ్రేయోభిలాషి
రీజియన్ చైర్మన్ - వి206ఎ మైదుకూరు



**దరిశా శ్రీనివాసులు**
ప్రధాన కార్యదర్శి - వీసీ
ఏవీఎస్ వీకేవీస్పీ కడప క్లబ్



**మాడిశెట్టి నారాయణ**
కోశాధికారి - వాసవి క్లబ్ ఇంటర్నేషనల్
ఏవీఎస్ వీకేవీస్పీ క్లబ్



**నారాయణ మహేష్ బాబు**
మాజీ సెక్రటరీ - వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్
ఏవీఎస్ వీకేవీస్పీ కడప క్లబ్




**పలకల సుబ్బారావు శ్రేష్ఠి**
మాజీ అధ్యక్షులు - శ్రీ కామిశెట్టి ఆండాలమ్మ
నరసింహులు శ్రేష్ఠి మెమోరియల్ వృద్ధాశ్రమం
కడప



**కొండపల్లి వెంకట సుభాష్ కుమార్**
మాజీ అధ్యక్షులు
విశ్వహిందూ పరిషత్ - బద్వేల్



**పెటేటి శ్రీనివాసులు**
సభ్యులు
శ్రీ ఆర్యవైశ్య సంఘం - కడప



**సుగ్రీవ్ చిన్న మస్తాన్ రావు**
వైస్ ప్రెసిడెంట్ - వాసవి సేవాదళ్
ప్రకాశం జిల్లా, ఎర్రగొండపాలెం గ్రామం



**అనుముల వేణుగోపాల్ శ్రేష్ఠి**
వీసీఐ - నవనిర్మాణ్ కోచ్ ట్రైనర్



**సుగ్రీవ్ చిన్న మస్తాన్ రావు**
వైస్ ప్రెసిడెంట్ - వాసవి సేవాదళ్
ప్రకాశం జిల్లా, ఎర్రగొండపాలెం గ్రామం



**నారాయణ రవికుమార్**
సభ్యులు - శ్రీ కామిశెట్టి ఆండాలమ్మ
నరసింహులు శ్రేష్ఠి మెమోరియల్ వృద్ధాశ్రమం
కడప



**ఎన్. భవాని ప్రసాద్**
ప్రభుత్వ చౌక ధాన్యపు డిపో రాష్ట్ర కార్యదర్శి &
కడప జిల్లా ప్రధాన కార్యదర్శి



**ముల్లంగి కృష్ణ మూర్తి**
శ్రీ రాజరాజేశ్వరి ఫొటో స్టూడియో
కడప



**వంకదారి చిన్న యల్లాయ్య**
కడప



**తిరుమల రెడ్డి శేఖర్**
కడప

Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/694644, Phone No.9346935672, kalamcounter@gmail.com